RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 257 ఆదివారం, అక్టోబర్ 04, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

- విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

■ విద్య, వైద్య శాఖలపై సీఎంవో అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.

■ ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల్లో సౌకర్యల కల్పనపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు.

■ అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి



హైదరాబాద్ :

ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సీఎం రేవంత్?రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు.విద్య, వైద్య శాఖలపై సీఎంవో అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, అధికారులకు కీలక ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతివారం సమీక్ష నిర్వహించాలి కలెక్టర్లతో పాటు అధికా రులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశిం చారు. ప్రభుత్వ పాఠశా లలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆస్పత్రు లను సందర్శిం చాల్సిం దేనని స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలో ప్రతీ వారం సమీక్ష నిర్వహించాలని నిర్దేశించారు. సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తం గా ఉండాలని సీఎం సూచించారు. పాఠ శాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేయాలన్నారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

పిల్లల ఆన్‌లైన్ భద్రతకు

ప్రత్యేక ఫ్రేమ్‌వర్



హైదరాబాద్ :డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెల ంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందిం చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారుల ను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగా హన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదిం పులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిం చాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్న ట్లు తెలిపారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సీఎం కీలక సూచనలు చేశారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనించేటప్పుడు తీర్పు లిచ్చేలా కాకుండా ఆసక్తిగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. "క్యూరియస్‌గా ఉండండి, జడ్జ్‌మెంటల్‌గా కాదు" అని ఆయన హితవు పలికారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే భరోసా సెంటర్లు, దేశంలోనే మొదటి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు, సైబర్‌హర్ యాప్ వంటివి సమర్థంగా పనిచేస్తున్నాయని సీఎం గుర్తుచేశారు.

వచ్చే ఎన్నికల్లో పోటీపై మంత్రి ఉత్తమ్

కీలక ప్రకటన



హైదరాబాద్, అక్టోబరు 3 :

వచ్చే ఎన్నికల్లో పోటీపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. డీ లిమిటెషన్ జరిగితే తుంగతుర్తిలో పోటీ చేస్తారనే ప్రచారాన్ని ఆయన ఖండించారు. హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి ఉత్తమ్ (శనివారం) చిట్‌చాట్ చేశారు. హుజూర్‌నగర్ నుంచే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఈ విషయంలో సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు.తుం గతుర్తిలోని తాను పుట్టిన స్వగ్రామం తాటిపాములలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూడు బ్యారేజీల్లో మొత్తం డిజైన్ సమస్య అయితే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని తేల్చిచెప్పారు. నిర్మాణ సంస్థల పరిధిలో ఏదైనా సమస్యలు ఉంటే వాళ్లే నిధులు ఖర్చు చేస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

బొల్లారం ఆయుధాల చోరీ కేసులో కీలక పురోగతి - మరో ఏడుగురు నిందితుల అరెస్ట్



బొల్లారం: సంచలనంగా మారిన బొల్లారం ఆయుధాల చోరీ కేసులో పోలీసులు కీలక పురోగతి సా ధించారు. ఆయుధాల చోరీ కేసులో మరో ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మల్లేశ్ ఇచ్చిన వివరాల తో వీరిని అదుపులోకి తీసుకున్నా రు. కేసుకు సంబంధించిన పలు విషయా లను మల్కాజి గిరి సీపీ సుమతి వెల్లడిం చారు. మల్లేశ్ ఇచ్చిన వివరాలతో ఈ కేసులో ప్రధాన నింది తుడు మల్లేశ్ ఇచ్చిన వివరాలతో నిందితులు శేషు, వినోద్, ప్రవీణ్, నిరంజన్, మల్లికా ర్జున్, బీర్బల్ షా, అవి దెయ్‌ను అరెస్టు చేసి నట్లు సీపీ సుమతి వెల్లడించారు. నింది తులను కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మల్లేశ్ ఒకేసారి ధనవం తుడు కావాలని సుమతి చెప్పారు. నిందితు డు గతంలోనూ అనేకు పాల్ప డ్డాడని తెలి పారు. స్నేహితులతో కలిసి మల్లేశ్ ఆయు ధాల చోరీకి పాల్పడ్డాడని సీపీ వివరించారు.

ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ కొనుగోలు చేసి ప్రయాణించిన

తెలంగాణ మంత్రులు

■ డే పాస్‌తో ఆర్టీసీ బస్సు, మెట్రో రైలులో ప్రయాణించిన మంత్రులు

■ బస్సులో బేగంపేట మెట్రోకు చేరుకున్న మంత్రులు

■ జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణం



హైదరాబాద్ :తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పలువురు మంత్రు లతో కలిసి ఈరోజు మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భం గా భట్టివిక్రమార్క మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ రవాణాను మరింత సులభతరం చేయడం కోసం ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ తీసుకొచ్చినట్లు తెలిపారు. భవిష్య త్తులో దీనిని ఆటోలు, క్యాబ్‌లకు అనుసం ధానించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. శనివారం డే పాస్‌తో మంత్రులతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో బేగంపేట మెట్రో స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి జూబ్లీ హిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సం దర్భంగా తనతో పాటు ప్రయాణించిన మంత్రులకు, భట్టి విక్రమార్క కాం బో పాస్ కొనుగోలు చేశారు.హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, ప్రజా రవాణా వైపు ప్రయాణికులను ఆకర్షితులను చేయడం కోసం ఈ పాస్ తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పా రు. ప్రస్తుతం వీటిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని వెల్లడ ించారు. ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని తెలిపారు. కాంబో పాస్‌పై ప్రయాణించిన మంత్రుల్లో వివేక్, అజారుద్దీన్ ఉన్నారు.

22-ఎ సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

భూముల రిజిస్ట్రేషన్లకు గ్రీన్‌సిగ్నల్



హైదరాబాద్, అక్టోబర్ 3: తెలంగాణలో భూ సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. నాలా అను మతి లేకుండా నివాస వినియోగంలోకి వచ్చిన పట్టా భూముల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమ మైంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటన విడుదల చేశారు. మెమో నెం. 48062/1/2026 ద్వారా జారీ అయిన ఈ ఉత్తర్వుల ద్వారా.. నాలా రుసుము చెల్లించి అర్హత ఉన్న భూములను రిజిస్టర్ చేసుకోవడానికి వీలు కల్పించారు. ఇప్పటికే జీవో 118, జీవో 76, ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సుల మేరకు పలు ఉత్తర్వులు జారీ చేయ గా, తాజాగా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు ఉన్న 22-ఎ ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమ తినిచ్చారు.ఈ నిర్ణయాలన్నింటినీ క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తి చిత్తశుద్ధితో అమలు చేయాలని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న యూఎల్సీ , నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమ స్యలను త్వరితగతిన పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ సంస్కరణల అమలుపై రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని.. అర్హులైన దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట కాలపరిమితిలోగా సేవలు అందించాలని ఆయన తేల్చిచెప్పారు.

75 శాతం సబ్సిడీతో రబీ విత్తనాల పంపిణీ..

రూ.52 కోట్లకు పైగా ఖర్చు



హైదరాబాద్, అక్టోబర్ 3:

రబీ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని రైతు నేస్తం 109వ ఎపిసోడ్‌లో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ మేరకు ఆయన రైతులను ఉద్దేశించి ప్రసంగిం చారు. యాసంగిలో తక్కువ నీరు, తక్కువ పెట్టు బడి, తక్కువ కాలవ్యవధిలో అధిక ఆదా యా న్నిచ్చే పంటలకే రైతులు ప్రాధాన్యం ఇవ్వా లని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం యాసంగి పంటలను ప్రోత్సహించేందుకు రైతులకు నాణ్య మైన విత్తనాలను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు రబీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. విత్తనాలపై 50 నుంచి 75 శాతం వరకు సబ్సిడీని కల్పిస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలి పారు. కొన్ని విత్తన రకాలకు 100 శాతం సబ్సి డీ అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. మొత్తంగా విత్తనాల సబ్సిడీకి రూ.52 కోట్లకు పైగా నిధు లను ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తుమ్మల తెలి పారు. రబీ పంటలైన నూనెగింజలు, పప్పుధా న్యాల సాగుకు ప్రభుత్వం భారీ ప్రోత్సాహ కాలను అందిస్తోందని తుమ్మల తెలిపారు. 21 జిల్లాల్లో 29వేల క్వింటాళ్లకుపైగా పప్పుధాన్యాల విత్తనాల పంపిణీమంత్రి తుమ్మల వెల్లడించారు.

నాలుగోసారి అధికారంలోకి వచ్చేందుకే

ఓట్ల తొలగింపు



హైదరాబాద్, అక్టోబరు 3 :

నాలుగోసారి అధికారంలోకి వచ్చేందుకే బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి ఓటర్ల జాబితా నుంచి ఓట్లను తొలగించే కుట్రకు పాల్పడుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు తీవ్ర ఆరోప ణలు చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియ ద్వారా ఈ కుట్రను అమలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. శనివారం హైదరాబా ద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని (ఈసీ) తన గుప్పిట్లో పెట్టుకుందని ఆరోపించారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లను తొలగింపజేస్తున్నారని వీహెచ్ అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాసి, కొత్త రాజ్యాంగాన్ని అమలు చేయాలనే దురుద్దేశం తోనే ఇదంతా చేస్తున్నారని ఆయన ధ్వజమె త్తారు. దేశవ్యాప్తంగా జనాభా గణన జరుగు తున్నా, అందులో ఓబీసీల ప్రస్తావన లేదని దుయ్యబట్టారు.ఈ అంశంపై పోరాటాన్ని ఉధృ తం చేస్తామని వీహెచ్ ప్రకటించారు. రేపు శంషాబాద్‌లో ఓబీసీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహిస్తామన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టి, 'ఓబీసీ గర్జన'ను ఢిల్లీ వరకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. న్యా యం కోసం పోరాడేందుకు ఇదే చివరి అవకా శమని, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరు స్తూ కేంద్రం ఓబీసీ గణన చేపట్టేవరకు పోరా టం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

విఖారాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్య..



పరిగి, అక్టోబర్ 4 (తెలంగాణ డైలి న్యూస్) :

విఖారాబాద్ జిల్లా పూడూరు మండలం మాటుగూడెం గ్రామంలో తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసు కుంది. కుటుంబ కలహాల కారణంగా మనస్తాపం చెందిన ఒక తల్లి, తన ఇద్దరు చిన్న పిల్లలతో కలిసి వ్యవసాయ బావిలో దూకి బలవన్మరణానికి పాల్పడింది.?మాటుగూడెం గ్రామానికి చెందిన మమతకు, ఆమె భర్త రాజుకు మధ్య కుటుంబ విషయమై గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన మమత, నిన్న ఉదయం తన కుమారుడు సాకేత్ (8), కుమార్తె జనశ్రీ (4)లను వెంటబెట్టుకుని ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయింది. రాత్రి వరకు వారు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారు. ఈ క్రమంలో సోమన్ గూర్తి గ్రామ శివారులోని ఒక వ్యవసాయ పొలం వద్ద ఉన్న బావి దగ్గర మమత చెప్పులు, బ్యాగు కనిపించడంతో వారు అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు రాత్రే గాలింపు చర్యలు చేపట్టారు. ?శనివారం ఉదయం పోలీసులు బావిలో గాలించగా తల్లి మమత, కూతురు జనశ్ర, సాకేత్, మృతదేహాలు లభ్యమయ్యాయి. వాటిని బయటకు తీసిన పోలీసులు, పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. క్షణికావేశంలో తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా మూడు ప్రాణాలు కోల్పోవడంతో మాటుగూడెం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

– కుటుంబ సభ్యులను పరామర్శించిన – మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

మాటుగూడెం గ్రామంలో జరిగిన ఈ ఘటన అత్యంత హృదయ విదారకరమైనది, కలచివేసేది. కుటుంబ కలహాలు ఏవైనా సరే, సమస్య వచ్చినప్పుడు ప్రాణాలు తీసుకోవడం ఎట్టి పరిస్థితుల్లోనూ పరిష్కారం కాదు. క్షణికావేశంలో తీసుకునే ఇలాంటి నిర్ణయాలు నిండు ప్రాణాలను బలిగొనడమే కాకుండా, కుటుంబాలను శాశ్వతంగా శోకసంద్రంలోకి నెడుతాయి. చిన్న పిల్లలను కూడా బలి తీసుకోవడం ఎంతో బాధాకరం. ఈ దుర్ఘటనను ఎదుర్కొంటున్న కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలి. ఇలాంటి కష్టకాలంలో బాధిత కుటుంబానికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి. ప్రజలు ఎవరూ కూడా ఆవేశంతో ఇలాంటి ఘాతుకాలకు పాల్పడవద్దు. సమస్యలుంటే పెద్దల సమక్షంలో లేదా ఇతరులతో చర్చించుకుని పరిష్కరించుకో వాలి తప్ప ఆత్మహత్యలే శరణ్యం అనుకోవద్దు. అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

బస్సులు సమయానికిరాక విద్యార్థుల అవస్థలు.

- బస్ స్టాండ్ వద్ద విద్యార్థుల ధర్నా..
- విఖారాబాద్ డిపో మేనేజర్..



పరిగి, అక్టోబర్ 4 (తెలంగాణ డైలి న్యూస్) :

చేవెళ్ల, హైదరాబాద్ లకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ విఖారాబాద్ బస్టాండ్ లో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ, విఖారాబాద్ డిపో నుండి హైదరాబాద్ కు సాధారణ, ఎక్స్ప్రెస్ బస్సులు అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు ఉదయం కాలేజీకి, సాయంత్రం ఇంటికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ?సాయంత్రం నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకు ఒక్క బస్సు కూడా లేకపోవడం చాలా బాధాకరమన్నారు. తాండూరు నుండి హైదరాబాద్ కు కూడా బస్సుల కొరత ఉండటం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విఖారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, బస్సుల కొరత ఉండటం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రభుత్వం మరియు అధికారులు వెంటనే స్పందించి, అత్యవసరంగా తగినన్ని బస్సులను ఏర్పాటు చేసి ప్రయాణికుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ?ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్, విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, నాయకులు దీపక్, సోహెల్, విష్ణు, చరణ్, పాండు, చైతన్య, సాయి, తేజ, శివ తదితర విద్యార్థులు మరియు ప్రయాణికులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

- ఘటన స్థలాన్ని పరిశీలించిన - మంత్రి







ఘటనలో నలుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని కేసారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందడంతో, ఆ కుటుంబానికి చెందిన బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. బంధువు కడసారి చూపు కోసం, అంత్యక్రియల్లో పాల్గొనేందుకు గ్రామస్తులంతా పెద్ద సంఖ్యలో ఒకే ప్రైవేటు బస్సులో బయలుదేరారు. బస్సులో మొత్తం 50 నుంచి 54 మంది ప్రయాణికులు ఉన్నట్లు పోలీసులు, స్థానిక అధికారులు ప్రాథమికంగా వెల్లడించారు. అనంతగిరి కొండపై నుంచి కిందికి దిగుతున్న సమయంలో ఘాట్ రోడ్డులోని ప్రమాదకర మలుపు వద్ద డ్రైవర్ బస్సుపై అంకుశం కోల్పోయాడు. డ్రైవర్ కంట్రోల్ తప్పడంతో బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది, ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనతో కేకలు వేశారు. ప్రమాద శబ్దం విని చుట్టుపక్కల స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి పరుగులు తీసి సహాయక చర్యలు ప్రారంభించారు. బస్సులో ఇరుక్కుపోయిన క్షతగాత్రులను స్థానికులు ఎంతో కష్టపడి బయటకు లాగారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ సిబ్బంది, అంబులెన్సులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నాయి. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను తక్షణమే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందించారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదానికి డ్రైవర్ నిద్రమత్తు, బ్రేక్ ఫెయిల్ కావడం లేదా ఘాట్ రోడ్డుపై వేగ నియంత్రణ కోల్పోవడమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాదానికి అసలు కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో లోతైన దర్యాప్తు చేపట్టారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, రికార్డులను సేకరించి డ్రైవర్ నిర్లక్ష్యంపై విచారణ జరుపుతున్నారు. మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో ఆసుపత్రి ప్రాంగణం తీవ్ర విషాదంలోకి వెళ్లిపోయింది. ఒకే గ్రామానికి చెందిన నలుగురు మహిళలు మృత్యువాత పడటంతో కేసారంలో ఛాతిని పిండేసే విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులు సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, విచారణకు ఆదేశించారు.

– ఘటన స్థలాన్ని పరిశీలించిన – మంత్రి

రోడ్డు ప్రమాద ఘటన తెలుసుకున్న వెంటనే రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక మాజీ ఎమ్మెల్యే హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. బస్సు బోల్తా పడిన ప్రాంతాన్ని, రోడ్డు వంపులను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగింది, బస్సు డ్రైవర్ ఏ విధంగా అంకుశం కోల్పోయాడు అనే వివరాలను స్థానిక పోలీసులను అడిగి తెలుసుకున్నారు.

పరిగి, అక్టోబర్ 4 (తెలంగాణ డైలి న్యూస్) :

డ్రైవర్ నిద్ర మత్తు ఘోర రోడ్డు ప్రమాదం అదుపుతప్పి బోల్తా పడిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు నలుగురు మృతి పలువురికి తీవ్ర గాయాలైన ఘటన వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది.
వికారాబాద్ జిల్లాలో శనివారం ఉదయం సంభవించిన పెను ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. అనంతగిరి ఘాట్ రోడ్డులో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడిన

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం..

- పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి...
- మండల ప్రత్యేక అధికారి ఆదేశం..



నవాబుపేట, అక్టోబర్ 4 (తెలంగాణ డైలి న్యూస్) :

మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి సర్వసభ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయరాం నాయక్, తహశీల్దార్ సురేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఎం నరసింహులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరి లింగం, మండలంలోని ప్రతి గ్రామం నుండి సర్పంచ్ లు, తెలంగాణ సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రంజిత్ గౌడ్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. వ్యవసాయం, పశుసంవర్ధక శాఖల పనితీరు, విద్య, వైద్య, తాగునీటి సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు మరియు గ్రామీణ అభివృద్ధి పనుల పురోగతి గురించి చర్చించారు. అలాగే గ్రామ పంచాయతీల పారిశుధ్యం, స్వచ్ఛభారత్ పనులు, వీధి కుక్కల నియంత్రణ, ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై ప్రధానంగా చర్చించారు. ?ప్రతి గ్రామంలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, గ్రామాల్లో ఉన్న సమస్యలను సకాలంలో పూర్తి చేస్తామని సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణలో అక్టోబర్ 10 నుంచి 18 వరకు ఘనంగా బతుకమ్మ వేడుకలు



హైదరాబాద్, అక్టోబరు 3 : అక్టోబర్ 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు బతుకమ్మ వేడుకలను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించనుంది. బతుకమ్మ ఏర్పాట్లపై సీఎస్ సంజయ్ జాజు (శనివారం) సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. 18వ తేదీన ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలు జరపనుంది. ఈ వేడుకను వేలాది మంది మహిళలతో భారీ బతుకమ్మ ఉత్సవం నిర్వహించనుంది. అమరవీరుల స్మారక కేంద్రం నుంచి ట్యాంక్‌బండ్ వరకు బతుకమ్మలతో ర్యాలీ చేపట్టనుంది.వందలాది మంది కళాకారులతో ప్రత్యేక సంస్కృతిక ప్రదర్శనలను ప్రభుత్వం నిర్వహించనుంది. సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ట్యాంక్‌బండ్‌పై ఈ వేడుకలు జరగనున్నాయి. ట్రాఫిక్ డైవర్షన్లు, బారికెడ్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేయనుంది. నెక్లెస్ రోడ్, బతుకమ్మ ఘాట్‌ల వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేయనుంది. నగరంలోని ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ లైట్లను అలంకరించనుంది. రవీంద్ర భారతిలో పది రోజుల పాటు బతుకమ్మ వేడుకలు నిర్వహించనుంది.రాష్ట్రంలోని టూరిజం కేంద్రాలు, ప్రముఖ ప్రాంతాల్లోనూ ఈ వేడుకలు నిర్వహించనుంది. బతుకమ్మ ఉత్సవాల కోసం ప్రత్యేక లోగో రూపకల్పన చేయనుంది. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026ను ప్రతిబింబించేలా ప్రభుత్వం లోగో రూపకల్పన చేయనుందని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు.

ఓటమిని జీర్ణించుకోలేక నాపై తప్పుడు ఆరోపణలు..

- బీసీ కమ్యూనిటీ హాల్‌లో గ్రామసభ పెడితే తప్పేంటి?..
- కనీస అవగాహన లేకుండా రాజకీయ కక్షసాధింపు చర్యలా?..
- దిగజారుడు రాజకీయాలు మానుకుంటే మంచిది..



పరిగి, అక్టోబర్ 4 (తెలంగాణ డైలీ న్యూస్) :

ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వికారాబాద్ జిల్లా పరిగి మండలం మిట్ట కోడూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ తీవ్ర వివాదానికి దారితీసింది. ఈ నేపథ్యంలో పరిగి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, మిట్టకోడూరు గ్రామ సర్పంచ్ మాణిక్యం తనపై వచ్చిన ఆరోపణలను ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడు తూ.. గ్రామసభను బీసీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తే తప్పేంటని ఆయన తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో తమ ఓటమిని ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారని కొందరిపై ఆయన మండిపడ్డారు. ఓటమిని జీర్ణించుకోలేక తనపై కుట్రపురితంగా ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ?గ్రామంలోని ప్రజలందరికీ, ఉపాధి కూలీలకు సౌకర్యవంతంగా ఉంటుందనే ఉద్దేశంతోనే గ్రామ పంచాయతీ కార్యాలయా నికి బదులుగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి కొంతమంది ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. ఓటమిని మనసులో పెట్టుకుని తనపై కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ విధంగా తప్పుడు ప్రచారాలు చేస్తూ అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గ్రామస్తులకు అనుకూలంగా ఉంటుందనే సదుద్దేశంతోనే ఆ భవనంలో గ్రామసభ ఏర్పాటు చేశామని చెప్పారు. ?దీన్ని కూడా రాజకీయం చేస్తూ కొందరు నాయకులు పనిగట్టుకుని విమర్శలు చేయడం తగదన్నారు. ఇలాంటి పనులు చేయడం చాలా సిగ్గుచేటని మాణిక్యం విమర్శించారు. ఇప్పటికే ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారు. ఇప్పటికైనా నాయకులు సోయి తెచ్చుకోవాలని ఆయన హితవు పలికారు. బాధ్యతాయుతంగా, పద్ధతిగా మాట్లాడితే అందరికీ మంచిదని ఆయన సూచించారు. గ్రామసభ ఎక్కడ నిర్వహించాలనే కనీస అవగాహన కూడా వారికి లేదని విమర్శించారు. కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల కోసం మాత్రమే నిరసనలు చేస్తున్నారన్నారు. ఇది వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రస్తుతం గ్రామస్తులు, ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున గ్రామసభకు హాజరవుతున్నారని తెలిపారు. గ్రామపం చాయతీ కార్యాలయంలో అంతమందికి సరిపడా స్థలం లేదని ఆయన వివరించారు. స్థలం సరిపోదు అనే ఒకే ఒక్క ఉద్దేశం తోనే బీసీ కమ్యూనిటీ హాల్‌లో గ్రామసభ నిర్వహించామన్నారు. దీన్ని పట్టుకొని కొందరు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు.గ్రామపంచాయతీకి తాళం వేసుకొని ఆలయం దగ్గర గ్రామసభ పెట్టారనడంలో ఎలాంటి నిజం లేదన్నారు. ఆ మాట పూర్తిగా అవాస్తవం అని, అలా మాట్లాడడం కరెక్ట్ కాదని ఆయన స్పష్టం చేశారు. ఆలయానికి అనుకొని ఉన్న బీసీ కమ్యూనిటీ హాల్‌లో ఎంతో విశాలంగా ఉందన్నారు. అందరికీ సౌకర్యవంతంగా ఉంటుందనే అక్కడే ఏర్పాటు చేశామని ఆయన పునరుద్ఘాటించారు. అంతేతప్ప ఇందులో మరో దురుద్దేశం ఏమాత్రం లేదని సర్పంచ్ మాణిక్యం తేల్చిచెప్పారు. గ్రామంలో ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరణను వారు చూసి ఓర్వలేకపో తున్నారని ఆరోపించారు. ప్రజల మన్ననలు చూసి జీర్ణించుకో లేకనే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని వెల్లడించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తన ప్రయాణం సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు ఎవరూ నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. సర్పంచ్‌గా ప్రజల మద్దతు తనకు పూర్తిగా ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇలాంటి విమర్శలు తనను మరింత బాధ్యతగా పనిచేసేలా ప్రేరేపిస్తాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. అనవసరమైన రాజకీయాలు మాని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

– ఎమ్మెల్యే సోషల్ మీడియా వారు ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య..

?చిన్నపాటి విషయాన్ని కూడా భూతద్దంలో పెట్టి రాజకీయం చేస్తున్నారన్నారు. ఈ చిన్న దాన్ని పట్టుకొని ఎమ్మెల్యే సోషల్ మీడియా, కొందరు కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారన్నారు. సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం చాలా సిగ్గుమాలిన చర్య అని మాణిక్యం తెలిపారు. ప్రజా సమస్యలను గాలికొదిలి ఇలాంటి పనికిమాలిన పనులు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, వారికి వాస్తవాలు తెలుసని చెప్పారు. అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా కొందరు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇలాంటి నిరాధార ఆరోపణలతో తనను ఏమీ చేయలేరని ఆయన స్పష్టం చేశారు.

ప్రియుడే అంతకుడు

- సంచలనంగా మారిన హత్య కేసు



కుల్కచర్ల, అక్టోబర్ 4 (తెలంగాణ డైలీ న్యూస్) :

అదృశ్యమైన మహిళ హత్యకు గురైన ఘటన వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. కుల్కచర్ల మండలం చెల్లాపూర్ గ్రామానికి చెందిన గంధం అమృతమ్మ (34) అదృశ్యమైన ఉదంతం హత్యగా తేలింది. ఈ ఘటనపై కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి వేగంగా దర్యాప్తు చేపట్టడం జరిగింది.దర్యాప్తులో భాగంగా అదే గ్రామానికి చెందిన మంగలి ఆనంద్ (28) పై పోలీసులకు అనుమానం కలిగింది. దీంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు ఆనంద్‌కు మృతురాలు అమృతమ్మతో గతంలో సన్నిహిత సంబంధం ఉన్నట్లు తేలింది. వీరిద్దరి మధ్య కొద్దికాలంగా ఆర్థిక లావాదేవీలకు సంబంధించి వివాదాలు నడుస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. గత నెల 18వ తేదీన అమృతమ్మ, ను ఆనంద్ తన మోటార్‌సైకిల్‌పై ఎక్కించుకొని వెన్నచెడ్ చెరువు కట్ట సమీపానికి తీసుకెళ్లాడు. అక్కడ జరిగిన ఘర్షణలో ఆమె చీర కొంగుతో గొంతు బిగించి హత్య చేసిన అనంతరం తన వెంట తెచ్చిన డీజిల్ పోసి నిప్పంటించాడు పూర్తిగా కాలకపోవడంతో పూర్తిగా కాలనీ ఆమె శరీర భాగాలను గోనెసంచులో వేసుకొని నారాయణపేట జిల్లా సమీపంలోని కృష్ణా నదిలో పారవేసినట్టు పోలీసుల విచారణలో నిందితుడు ఒప్పుకున్నట్టు తెలిపారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతురాలు శరీర భాగాలను గుర్తించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పై రమేష్ కుమార్ మాట్లాడుతూ.. సంబంధాలు పెడదోవ పడితే ఎంతటి ఘోరానికి దారితీస్తాయో ఈ ఘటనే నిదర్శనం. అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాము. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఎంతవారైనా ఉపేక్షించేది లేదు. త్వరలోనే పూర్తి ఆధారాలతో కేసును కోర్టులో ప్రవేశపెట్టి నిందితుడికి తగిన శిక్ష పడేలా చూస్తాము" అని తెలిపారు.

ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.

- కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి





పరిగి, అక్టోబర్ 4 (తెలంగాణ డైలీ న్యూస్) :

గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పిలుపునిచ్చారు. రాబోయే గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి శని వారం పరిగి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న గ్రాడ్యు యేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రతి ఒక్కరిలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకురా వాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని తెలిపారు. ప్రస్తుతం సమాజంలోని విద్యావంతుల్లో ప్రభుత్వ పాలన పట్ల తీవ్రమైన అసంతృప్తి నెలకొని ఉందని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థి ఎవరైనప్పటికీ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ జెండాను ఘనంగా ఎగరేయాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తులనాత్మకంగా వివరిస్తూ ఓటర్లను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులందరూ సైనికుల్లా పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి శ్రమించాలని తెలిపారు. విద్యావంతులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. స్థానిక సంస్థల ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. గ్రాడ్యుయేషన్ ఓటర్లను పెద్ద ఎత్తున నమోదు చేయించేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని తెలిపారు. ఈ విషయాన్ని విద్యావంతులైన ఓటర్ల వద్దకు చేర్చి ప్రభుత్వ మోసాలను ఎండగట్టాలని కోరారు.

– ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం పట్టభద్రుల బాధ్యత.. అనిల్ రెడ్డి

ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడంలో పట్టభద్రులు యువత ఎప్పుడూ ముందుండాలని తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజల ముందు ఉంచడంలో పార్టీ నాయకులు క్రియాశీలక పాత్ర పోషించాలని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ద్వారా రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ పాలన రావాలని పేర్కొన్నారు. ఈ లక్ష్యం కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల మోసాన్ని యువతకు వివరించాలని సూచించారు. నిరుద్యోగ లకు ఇస్తామన్న భృతి ఇప్పటివరకు అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో పారదర్శకత లేకపోవడం వల్ల యువత తీవ్ర నిరుత్సాహంలో ఉందని గుర్తుచేశారు. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరును కలిసి ప్రభుత్వ మోసపూరిత విధానాలను చర్చించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై పార్టీ విజయానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజ కవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు ఘన సత్కారం

-- ప్రజలతో సత్సంబంధాలే లక్ష్యంగా పరిచయ వేదిక కార్యక్రం ...



బాలానగర్ అక్టోబర్ 04 (సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి నుంచి బాలానగర్ డివిజన్ పరిధిలోకి వచ్చిన నేపథ్యంలో పోలీసు అధికారులకు స్వాగతం పలుకుతూ జింకలవాడ సామాజిక భవనంలో పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ నగర్ ఏసీపీ, బాలానగర్ డివిజన్ ఏసీపీ నరేష్ రెడ్డి, బాలానగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ స్వామి గౌడ్‌లను స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువ కావడానికి, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి ఇటువంటి పరిచయ వేదికలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పోలీసు అధికారులు, ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాల మధ్య సమన్వయం పెంపొందించడం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు మరింత కృషి చేయవచ్చని అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసు అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో పాటు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తూము ఎల్లారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్ ముదిరాజ్, శ్రీనివాస్, వెంకటేష్ యాదవ్, సుధాకర్ రెడ్డి, కన్నయ్య, రాజు, పెద్ద రామ్ రెడ్డి తదితరులు పాల్గొని పోలీసు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు

యువతలో సేవాభావానికి బలమైన పునాది

- సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి
- సేవా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బిజెపి నాయకులు



పరిగి, అక్టోబర్ 4 (తెలంగాణ డైలీ న్యూస్) :

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంపర్క్ అభియాన్‌లో భాగంగా పరిగి పట్టణంలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమం ఘనంగా జరిగింది.పరిగి ?మున్సిపాలిటీ పరిధిలోని ఇండస్ట్ వ్యాలీ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ?విద్యార్థుల్లో కేవలం విద్యాపరమైన నైపుణ్యాలే కాకుండా సృజనాత్మక ఆలోచనలు, దేశభక్తి, సామాజిక బాధ్యత, సేవాభావం వంటి విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. చిన్న వయసులోనే విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ?సేవా సంపర్క్ అభియాన్ అంటే కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, సమాజంలోని వివిధ వర్గాలతో అనుసంధానం పెంచుతూ యువతలో సేవా భావన మరియు సామాజిక బాధ్యతను పెంపొందించే ఒక గొప్ప ప్రయత్నమని పేర్కొన్నారు. పరిగి పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సేవా సంపర్క్ అభియాన్ జిల్లా కోకన్వీనర్ జి. అనూష బాబ్జి ముకుంద నాగేశ్వర్, పాఠశాల కరస్పాండెంట్ వీరేష్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు కార్యకర్తలకు పాల్గొన్నారు.

చిన్నారుల మధ్య మాజీ కార్పొరేటర్ జన్మదిన వేడుకలు



అడ్డగుట్ట, అక్టోబర్ 3

మహేంద్ర హిల్స్‌లోని శ్రీవిద్యాస్ సెంటర్‌లో అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మానసిక వైకల్యం కలిగిన చిన్నారుల మధ్య ఆమె కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.కేక్ కట్ చేసిన అనంతరం చిన్నారులతో కలిసి భోజనం చేసిన ప్రసన్నలక్ష్మి, వారితో కొంతసేపు సరదాగా గడిపారు. చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో మానసిక సంతృప్తిని కలిగించిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వివిధ పార్టీల నేతలు, సంఘాల నాయ కులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ప్రసన్నలక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అనంతగిరి ఘాట్‌రోడ్డులో బస్సు బోల్తా - ముగ్గురు మృతి, 51 మందికి గాయాలు

వికారాబాద్ జిల్లా :అనంతగిరి ఘాట్‌రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ ట్రావెల్స్? బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. మరో 51 మందికి గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను అంబులెన్సులు, వాహనాల్లో సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో ట్రావెల్స్ బస్సులో 54 మంది ప్రయాణికులు ఉన్నారు. మెరుగైన వైద్యానికి సీఎం ఆదేశాలుపటాన్‌చెరు నుంచి వికారాబాద్ జిల్లా చింతకుంట వెళుండగా ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న బంధువు అంత్యక్రియలకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు



తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.సహాయక చర్యల్లో పాల్గొనాలిబస్సు ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం, పలువురు గాయపడటం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.క్షతగాత్రులను వెంటనే రక్షించి, అవసరమైన వైద్య సహాయం అందించేందుకు సహాయక చర్యల్లో పాల్గొనాలని స్థానిక బీఆర్ఎస్ నాయకత్వానికి పిలుపునిచ్చారు. ప్రమాదంలో చిక్కుకున్న వారికి అవసరమైన సహాయం అందేలా స్థానిక నాయకులు అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. 'వికారాబాద్ జిల్లా అనంతగిరి సమీపంలో బస్సు లోయలో పడిపోయిన ఘటన తీవ్రంగా కలచివేసింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం, పలువురు గాయపడటం బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను."

వరంగల్ ఎయిర్‌పోర్టు పనుల్లో ముందడుగు.. బౌండరీ వాల్‌కు టెండర్ ఖరారు



వరంగల్ :వరంగల్ (మామనూరు) ఎయిర్‌పోర్టు అభివృద్ధి పనుల్లో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మొదటి దశ పనులకు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి కాంట్రాక్టు సంస్థను ఖరారు చేసింది. ఎయిర్‌పోర్టుకు కొత్తగా సేకరించిన భూమికి రక్షణ గోడ (బౌండరీ వాల్) నిర్మించే పనులను హైదరాబాద్‌కు చెందిన సైదాక్స్ ఇంజనీర్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ దక్కించుకుంది.ఈ కాంట్రాక్టును సెప్టెంబర్ 29న ఖరారు చేశారు. ఈ పనుల కోసం ఏఏఐ రూ.21.39 కోట్లను అంచనా వ్యయంగా నిర్ణయించగా, సైదాక్స్ సంస్థ కేవలం రూ.13.28 కోట్లకే పనులు పూర్తి చేస్తామని బిడ్ దాఖలు చేసింది. ఇది అంచనా వ్యయం కంటే 37.89 శాతం తక్కువ. దీనివల్ల ప్రభుత్వానికి దాదాపు రూ.8.10 కోట్లు ఆదా కానుంది.కాంట్రాక్టు ప్రకారం, కొత్తగా సేకరించిన 283 ఎకరాల భూమి చుట్టూ ప్రీకాస్ట్ బౌండరీ వాల్ నిర్మించడంతో పాటు, పాత ప్రహరీ ఎత్తును కూడా పెంచనున్నారు. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) నిబంధనలకు అనుగుణంగా ఈ పనులు జరుగుతాయి. అక్టోబర్ 9న పనులు ప్రారంభించి, 15 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒప్పందం ప్రకారం, అక్టోబర్ 14లోపు సైదాక్స్ కంపెనీ ప్రతినిధులు హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టులోని ఏఏఐ కార్యాలయంలో అధికారిక ఒప్పందంపై సంతకాలు చేయాలి.

కాంగ్రెస్ పని అయిపోయిందనడానికి సంకేతం ఇదే



హైదరాబాద్:సాధారణంగా ఎప్పుడైనా ప్రతిపక్షం నుంచి అధికారంవైపు పోతరు.. ఇంకా ఎన్నికలు రెండేళ్లున్నాయి. కానీ ఇప్పుడే కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతోంది. ఇది దేనికి సంకేతం ఇక కాంగ్రెస్ పని అయిపోయిందన్నారు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు . నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీ చేరారు. వారికి హరీశ్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడేళ్లవుతోంది.. వీళ్లవి ఉత్తుత్త మాటలే తప్ప చేతలేవి లేవని మనసున పట్టింది. ఈ రోడ్లు కూడా వేయడానికి చేతనైతలేదు.. కొత్తరోడ్డు కాదు.. ఉన్న రోడ్డుకు పొక్కలు పడితే డాంబర్ పోయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడేళ్లయింది. ఆనాడు కేసీఆర్ రోడ్డు వేయిస్తే బొక్కలు పడితే డాంబర్ పోసే తెలివిలేదు ప్రభుత్వానికి అన్నారు. ఇందులో ఉంటే కూడా దండగే..దీంతో కాంగ్రెసోళ్లమని చెప్పుకుందామంటే వాళ్లకు భయమైతుందన్నారు.

బొల్లారం ఆయుధాల చోరీ కేసులో కీలక పురోగతి - మరో ఏడుగురు నిందితుల అరెస్ట్

బొల్లారం: సంచలనంగా మారిన బొల్లారం ఆయుధాల చోరీ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఆయుధాల చోరీ కేసులో మరో ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మల్లేశ్ ఇచ్చిన వివరాలతో ఈ కేసు లోని ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన పలు విషయాలను మల్కాజిగిరి సీపీ సుమతి వెల్లడించారు. మల్లేశ్ ఇచ్చిన వివరాలతోఈ కేసులో ప్రధాన నింది తుడు మల్లేశ్ ఇచ్చిన వివరాలతో నిందితులు శేషు, వినోద్, ప్రవీణ్, నిరంజన్, మల్లికార్జున్, బీర్బల్ షా, అవి దెయ్‌ను అరెస్టు చేసినట్లు సీపీ సుమతి స్పష్టం చేశారు. ఈ కేసుకు సంబంధించి నిందితుల వివరాలను కోర్టులో ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. నిందితుడు మల్లేశ్ ఒకేసారి ధనవంతుడు కావాలని ఈ నేరానికి పాల్పడ్డాడని చెప్పారు. నిందితుడు గతంలో కూడా చాలా దొంగతనాలకు పాల్పడ్డాడని అన్నారు. తన స్నేహితులతో కలిసి మల్లేశ్ ఆయుధాల చోరీకి పాల్పడ్డాడని వివరించారు.దోపిడీలకు వాడాలని కుట్రఏ2 శేషు, ఏ3 వినోద్, ఏ4 ప్రవీణ్? ఆర్మీలో పని



చేస్తున్నట్లు దర్యాప్తులో గుర్తించినట్లు సీపీ సుమతి పేర్కొన్నారు. ఆయుధాలను బ్యాంకులు, జ్యువెల్లరీ షాపుల్లో చోరీలకు వాడాలనుకున్నార ని వెల్లడించారు. ధనవంతులను బెదిరించి దోపిడీలకు వాడాలని కుట్ర చేసినట్లు తేలిందని తెలిపారు.ఉగ్రవాద లింకులు లేవని స్పష్టంఆయుధాలు కావాలని ఇద్దరు పశ్చిమ్ బెంగాల్ వాసులు సంప్రదించారని చెప్పారు. పిస్టల్‌కు రూ.3 లక్షలు, లాంగ్ వెపన్‌కు రూ.5 లక్షలకు ఒప్పందం జరిగిందని వెల్లడించారు. మల్లేశ్‌పై గతంలో అచ్చంపేట, అమ్రాబాద్ పీఎస్‌లలో చోరీ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయుధాల కేసులో ఉగ్రవాద లింకులు లేవని స్పష్టం చేశారు. ఆయుధాలతో చోరీలకు పాల్పడే ఉద్దేశంతోనే కుట్ర జరిగిందని వివరించారు.

కనీస ఛార్జీలు పెరిగాయ్ - ఇకనైనా ఆటో అన్న 'మీటరు' వేసేనా

హైదరాబాద్: ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఆటోలు, బైకులు, క్యాబ్?లలో సులభంగా ప్రయాణిస్తున్నాం. పైగా ఓలా, ఊబర్, ర్యాపిడో వంటి యాప్‌లు అందుబాటులోకి రావడంతో ప్రయాణం మరింత సులభతరమైంది. అయితే గతంలో హైదరాబాద్‌లో ఒక చోట నుంచి మరో ప్రాంతానికి వెళ్లాలంటే ఆటోలనే ఆశ్రయించేవారు. ముందుగా మీటరా, లేదా మీటరు లేకుండానా అని డ్రైవర్‌తో ప్రయాణికులు మాట్లాడుకునే వారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఈ సంప్రదాయం పూర్తిగా కనుమరుగైపోయింది.ప్రధానంగా సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో ఆటోలు బుక్ చేసుకునేందుకు యాప్?లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో నేటి జెన్ ఆల్ఫా తరానికి ఆటో మీటర్ అంటే ఏమిటో కూడా తెలియడం లేదు. నేడు నగరంలో ఉన్న ఆటోల్లో దాదాపుగా ఇవి కనుమరుగయ్యాయి. ఇదిలా ఉండగా ఆటోల కనీస ఛార్జీలు పెంచుతూ రవాణా శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ మీటర్ల అంశం మరోసారి చర్చల్లోకి వచ్చింది. ప్రస్తుతం నగరవ్యాప్తంగా సుమారు 1.09 లక్షల ఆటోలు తిరుగుతున్నాయి.ఉన్నా పనిచేయవు, చేసినా వేయరునగరంలోని ఆటో ఛార్జీలు పెంచక సుమారు పుష్కర కాలం అవుతోందని ఆటో డ్రైవర్లు చెబుతున్నారు. మీటర్లు ఉన్నప్పటికీ అవి కేవలం అలంకారప్రాయంగా మార్చారని అంటున్నారు. చాలా వరకు నిర్దిష్ట దూరానికి తగిన ఛార్జీలు వసూళ్లు చేస్తున్నారు. యాప్?ల వినియోగం పెరగడంతో ప్రయాణికులకు కూడా మీటర్లు అవసరం అంతగా లేకపోయింది. నేడు వెళ్లాల్సిన దూరం యాప్?లో చూసుకొని ఆటో, క్యాబ్, బైక్‌ల ఛార్జీలు చూసుకొని



ఉత్తమమైన దానిని ఎంచుకొని బుక్ చేస్తున్నారు.పక్కాగా అమలు చేస్తేనే మేలుపెంచిన ఆటో ఛార్జీలపై ప్రయాణికులు స్పందిస్తున్నారు. పెంచిన ధరలను ఆటోవాలాలు ఎప్పటి నుంచో అమలు చేస్తున్నారని చెబుతున్నారు. మరి కొన్ని చోట్లైతే సాధారణ ఛార్జీల కంటే ఎక్కువగానే వసూలు చేస్తున్నారని అంటున్నారు. అయితే మీటర్?ను పక్కాగా అమలు చేస్తే ప్రయాణికులకు మేలు కలుగుతుందని సూచిస్తున్నారు."ప్రస్తుతం ఛార్జీలు ఓ కొలిక్కి వచ్చాయి. మరో మూడు నెలల్లో ఆటోలన్నీ డిజిటల్? మీటర్లు పెట్టుకోవాలి. దీనిపై విధి విధానాలను త్వరలో వెల్లడిస్తాం. ఫిట్‌నెస్‌కు ముందు తూనికల కొలతల అధికారులు పరిశీలించి మీటర్ లాక్ తీసి ఆటోకు బిగించి ధ్రువీకరిస్తారు. ఆ తర్వాతే ఫిట్‌నెస్ పూర్తవుతుంది" - వెంకటరమణ, జేటీసీ ప్రయాణికులూ సహకరించాలిదశాబ్ద కాలం తర్వాత ఆటో ఛార్జీలు పెరిగాయని ఆటో సంఘాల ఐకాస నేత సత్తిరెడ్డి పేర్కొన్నారు. దీనికి ప్రయాణికులు సహకరించాలని కోరారు. ఆటో డ్రైవర్లు సాధ్యమైనంత త్వరగా మీటర్లు బిగించుకునేలా చేస్తామన్నారు. యాప్ సేవలు వాడుకున్నా మీటర్లతో ఎలాంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు.ఆటో కనీస ఛార్జ్ రూ.30తెలంగాణలో ఆటో ఛార్జీలు పెంచుతూ రవాణా శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సుమారు పన్నెండు సంవత్సరాల తర్వాత ఆటో ఛార్జీలు పెరిగాయి. 1.6 కి.మీ. వరకు ఆటో కనీస ఛార్జ్ రూ.30గా ఉండనుంది. కనీస ఛార్జ్ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ.14 చొప్పున వసూలు చేయనున్నారు. ప్రతి నిమిషానికి ఆటో డిటెన్షన్ ఛార్జీలు 75 పైసలుగా నిర్ణయించారు. అర్హత ఉన్న ప్రతి లగేజీ ప్యాకేజీకి ఛార్జీ రూ.25 పైసల నుంచి రూ.50 పైసలకు పెంచారు. మూడు నెలల్లోపు డిజిటల్ మీటర్ల ఏర్పాటుగరిష్ఠ లగేజీ పరిమితి 100 కిలోలుగానే కొనసాగించారు. రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 5 వరకు ఒకటిన్నర శాతం అదనపు ఛార్జీలు వసూలు చేసేందుకు అనుమతి ఇచ్చారు. మూడు నెలల్లోపు డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రవాణా శాఖ ఉత్తర్వులు జారీచేసింది.

సంకపల్లిలోని 45 ఇండ్లకు పరిహారం ఎప్పుడు ఇస్తారు

వేములవాడ: వేములవాడలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. సిరిసిల్లలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఆది శ్రీనివాస్‌కు వాక్చాతుర్యం, మాట్లాడే ప్రతిభ ఉన్నప్పటికీ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆ స్థాయిలో ఫలితాలు



కనిపించడం లేదని చల్మెడ విమర్శిం చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పకుండా ఇతర అంశాలను తెరపైకి తీసుకురావడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.చల్మెడ మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్యలను ప్రస్తావిస్తూ.. గతంలో సంకపల్లి వంటి గ్రామాల్లో అప్పటి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యటించిన సందర్భంగా నిర్వాసితులకు రూ.5.04 లక్షల పరిహారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.మిడ్ మానేరు సమస్యలు 2005--06 కాలం నుంచే కొనసాగుతున్నాయి. 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వాసితులకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొని ప్రాజెక్టును పూర్తి చేసింది. ఇప్పుడు మిగిలిన సమస్యల పరిష్కారంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలి అని చల్మెడ అన్నారు.

'పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి'

నల్గొండ రూరల్, అక్టోబర్ 03 :



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ మాదిగ సైన్యం (టీఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కత్తుల రవన్న మాదిగ డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌లు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నల్లగొండలోని తెలంగాణ మాదిగ సైన్యం జిల్లా కార్యాలయంలో శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ మాదిగ సైన్యం సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల కోసం అద్దె హాస్టల్ భవనాలపై ఆధారపడకుండా సొంత భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఎంఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొడతాల నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి నక్కల సైదులు, జిల్లా అధ్యక్షుడు నరసింహ, టీఎంఎస్ నాయకులు పెదమం శివ, గిరి, చందు, మోహన్ పాల్గొన్నారు.

తెలంగాణలో స్థానికత అంశం - మరోసారి స్పష్టత ఇచ్చిన సుప్రీంకోర్టు

హైదరాబాద్ :తెలంగాణ స్థానికత విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత ఇచ్చింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొంది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాల్సిందేనని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ బెంచ్ ఇచ్చిన తీర్పును పునరుద్ఘాటించింది. తెలంగాణ స్థానిక రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యాభ్యాసం తప్పనిసరి నిబంధనను సవాల్ చేస్తూ జెల్ల అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. నిబంధన ఏకపక్షంగా ఉందన్న పిటిషనర్? వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం కొట్టివేసింది. ఎంబీబీఎస్ అర్హత పరీక్ష(నీట్)కు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదువుకుంటేనే స్థానికత వర్తిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం



చేసింది. ఈ వ్యవహారంలో గతంలో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోను మరోసారి అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది.అసలు కథ మొదలైంది ఇక్కడ : వైద్య విద్యలో స్థానిక కోటా కింద ప్రవేశాలు పొందాలనుకున్న విద్యార్థులు నీట్ రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు స్వరాష్ట్రం తెలంగాణలో చదివి ఉండాలని ప్రభుత్వం గతంలో ఉత్తర్వులను జారీ చేసింది. అప్పుడే కొంతమంది విద్యార్థులు ఈ అంశంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్? దాఖలు చేయగా, నిబంధనలను తప్పుబడుతూ న్యాయస్థానం తీర్పు వెలువరించింది.దీనిపై తెలంగాణ ప్రభుత్వం నేరుగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. ఈ కేసు విచారణను చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌చంద్రన్‌ల ధర్మాసనం అన్ని అంశాలను పరిగణించి కొద్ది రోజుల పాటు తీర్పును రిజర్వ్ చేసింది. ఆగస్టు 05న వాదనలను విన్న అనంతరం విచారణను ముగిస్తున్నట్లు తెలిపిన న్యాయస్థానం, ఇంకేమైనా వాదనలుంటే ఆగస్టు 8లోపు లిఖితపూర్వకంగా సమర్పించాలని ఇరు వర్గాలను ఆదేశించింది.ప్రభుత్వంపై సీజేఐ ఆగ్రహం : స్థానికత సమస్యకు ప్రభుత్వమే పరిష్కార మార్గాలను చూపాలని, లేదంటే పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని జస్టిస్ గవాయ్ విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై ఘాటుగా స్పందించారు. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణన్ పరిష్కార మార్గాలు చెప్పకుండా తాము వాదనలు వినిపించాలనుకుంటున్నట్లు ధర్మాసనంతో చెప్పారు.

తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
తెలుగు దినపత్రిక
ఆదివారం, అక్టోబర్ 04, 2026

గ్రూప్ దశ తర్వాతే అసలు ఆట.. వరల్డ్‌కప్‌లో 'సూపర్-7'



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రతిష్టాత్మక వన్డే వరల్డ్‌కప్ 2027 షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఈ టోర్నమెంట్‌ను మరింత ఉత్కంఠగా మార్చేందుకు ఐసీసీ పలు కీలక మార్పులు చేసింది. ముఖ్యంగా సెమీఫైనల్స్ ఆడే ముందు సరికొత్తగా సూపర్-7 స్టేజ్‌ను ప్రవేశపెట్టి క్రికెట్ అభిమానులకు సరికొత్త అనుభూతిని పంచనుంది. గతంలో గ్రూప్ దశ ముగిసిన వెంటనే నేరుగా సెమీఫైనల్స్ జరిగేవి. కానీ ఈసారి ఆ పద్ధతిలో మార్పు చేసి జట్ల మధ్య పోటీని మరింత రసవత్తరంగా మార్చాలని ఐసీసీ నిర్ణయించింది. ఈ కొత్త ఫార్మాట్ ద్వారా టోర్నమెంట్‌లో ఉత్కంఠ తారాస్థాయికి చేరుకుంటుందని క్రీడా నిపుణులు భావిస్తున్నారు.ఏమిటి ఈ సూపర్-7 స్టేజ్.. ఎలా పనిచేస్తుంది?2027 వన్డే వరల్డ్‌కప్‌లో మొత్తం 12 జట్లను ఆరు చొప్పున రెండు వేర్వేరు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్-ఏలో భారత్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, జింబాబ్వేతో పాటు ఒక క్వాలిఫైయర్ జట్టు ఉన్నాయి. అలాగే గ్రూప్-బీలో సౌతాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, ఇంగ్లండ్, బంగ్లాదేశ్‌తో పాటు మరో క్వాలిఫైయర్ జట్టు ఉన్నాయి. గ్రూప్ దశ ముగిసిన తర్వాత ప్రతి గ్రూప్ నుంచి టాప్-3 జట్లు నేరుగా సూపర్-7 స్టేజ్‌కు అర్హత సాధిస్తాయి. ఇక ఏడవ జట్టు కోసం రెండు గ్రూప్‌లలో నాల్గో స్థానంలో నిలిచిన జట్ల మధ్య పాయింట్లు, విజయాలు, నెట్ రన్ రేట్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు.

సూపర్-7 ప్రత్యేకతలు, కొత్త నిబంధనలు

ఈ సూపర్-7 స్టేజ్‌లోకి ప్రవేశించిన తర్వాత అన్ని జట్లకు సరికొత్త ఆరంభం లభిస్తుంది. గ్రూప్ దశలో సాధించిన పాయింట్లతో ఎలాంటి సంబంధం లేకుండా, పట్టిక సున్నా నుంచి మళ్లీ మొదలవుతుంది. ఈ రౌండ్‌లో ప్రతి జట్టు మిగతా జట్లతో రౌండ్ రాబిన్ పద్ధతిలో తలపడాల్సి ఉంటుంది. అంటే ప్రతి జట్టు మొత్తం 6 మ్యాచ్‌లు ఆడుతుంది. ఈ దశలో మొత్తం 21 మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాప్-4 స్థానాల్లో నిలిచిన జట్లు మాత్రమే సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. ప్రీ-సీడెడ్ నిబంధనల ప్రకారం మ్యాచ్‌ల షెడ్యూల్ ముందే స్పష్టత ఇవ్వడం వల్ల అభిమానులకు ఎలాంటి గందరగోళం ఉండదు.కనీసం రెండు సార్లు భారత్ -- పాకిస్థాన్ పోరుఐసీసీ ప్రవేశపెట్టిన ఈ కొత్త సూపర్-7 ఫార్మాట్ కారణంగా క్రికెట్ లవర్లకు అత్యంత ఇష్టమైన భారత్ -- పాకిస్థాన్ మ్యాచ్‌లు కనీసం రెండు సార్లు చూడటానికి వీలవుతుంది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్ దశలో ఇరు జట్లు ఇప్పటికే ఒకసారికీ పైగా తలపడనుండగా, ఇప్పుడు సూపర్-7 స్టేజ్‌లో కూడా భారత్, పాకిస్థాన్‌ల మధ్య మరో హైవోల్టేజ్ మ్యాచ్ ఖాయమైంది. ఒకవేళ నాకౌట్ దశలైన సెమీఫైనల్ లేదా ఫైనల్‌లో కూడా ఈ రెండు జట్లు తలపడితే, అభిమానులకు మూడోసారి కూడా ఈ చిరకాల



అంతర్జాతీయ వేదికపై చరిత్ర సృష్టించిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ

భారతీయ క్రికెట్ రంగానికి చెందిన టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరో అరుదైన ఘనతను సాధించాడు. కేవలం 15 సంవత్సరాల వయసులోనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఈ కుర్రాడు, ప్రఖ్యాత టైమ్ మ్యాగజైన్ ప్రకటించిన ఽ×వీఱ100 చీవళ్ జాబితాలో స్థానం సంపాదించుకున్నాడు. భవిష్యత్తును తీర్చిదిద్దే వర్ధమాన తారల జాబితాలో ప్రపంచం నలుమూలల నుంచి ఎంపిక చేసిన ఏడుగురు అథ్లెట్లలో వైభవ్ ఒకడిగా నిలిచాడు. విశేషం ఏంటంటే ఈ ప్రతిష్టాత్మక జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక క్రికెటర్ అలాగే ఏకైక భారతీయుడు కూడా వైభవ్ కావడం గమనార్హం. ఆయన ప్రతిభను గుర్తించిన టైమ్ మ్యాగజైన్ ఫినోమ్ కేటగిరీలో చేర్చి, ప్రపంచ క్రీడా రంగంలో అత్యంత ఆకర్షణీయమైన శక్తిగా మారుతున్నాడని ప్రశంసించింది.

వైభవ్ సూర్యవంశీతో పాటు ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ జాబితాలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మరో ఆరుగురు యువ క్రీడాకారులు చోటు దక్కించుకున్నారు. వారిలో అమెరికన్ కాలేజ్ ఫుట్‌బాల్ క్వార్టర్ బ్యాక్ ఆర్చ్ మానింగ్, ఎన్బీఏ స్టార్ టైరిస్ మాక్సీ, అమెరికా మహిళల సాకర్ జట్టు డిఫెండర్ నవోమి గిర్మా ఉన్నారు. అలాగే ఫిలిప్పీన్స్ టెన్నిస్ క్రీడాకారిణి అలెగ్జాండ్రా ఈలా, అమెరికా పురుషుల సాకర్ ఆటగాడు ఫోలారిన్ బలోగున్, డబ్ల్యూఎన్బీఏ గార్డ్ ఒలివియా మైల్స్ కూడా ఈ జాబితాలో వైభవ్‌తో పాటు స్థానం పొందారు. వీరందరితో పాటు భారత్ తరఫున వైభవ్ ఒక్కడే ఈ జాబితాలో నిలవడం మన దేశానికి గర్వకారణం.వైభవ్ చిన్న వయసులోనే క్రికెట్ ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తూ వచ్చాడు. 2024లో బీహార్ తరఫున రంజీ ట్రోఫీ ద్వారా ఫస్ట్-క్లాస్ అరంగేట్రం చేసినప్పుడు ఆయన వయసు కేవలం 12 సంవత్సరాలే కావడం విశేషం. ఆ తర్వాత ఐపీఎల్ మెగా టోర్నీలో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ రూ.కోటికి ఈ యువ ఆటగాడిని దక్కించుకుంది. అరంగేట్రం చేసిన తొలి ఐపీఎల్ సీజన్‌లోనే కేవలం ఏడు మ్యాచ్‌లు ఆడి అద్భుతమైన సెంచరీ బాది

వరల్డ్ కప్ కోసం బీసీసీఐ మాస్టర్ ప్లాన్.. సౌతాఫ్రికాలో 6 వన్డేల సిరీస్

వచ్చే ఏడాది జరిగే ఈ ఐసీసీ ఈవెంట్‌కు ముందు సౌతాఫ్రికా గడ్డపై ఆరు మ్యాచ్‌ల భారీ వన్డే సిరీస్ ఆడేలా షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఫైనల్ వరకు వెళ్లినప్పటికీ ఆస్ట్రేలియా చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచిన భారత్, ఈసారి ఎలాంటి లోపాలు లేకుండా ట్రోఫీని గెలవాలని భావిస్తోంది.సౌతాఫ్రికా పిచ్‌లపై సాధనకు ప్లాన్ ప్రముఖ ఆంగ్ల దినపత్రిక నివేదిక ప్రకారం.. డిసెంబర్ 2023లో భారత్ అక్కడ చివరిసారిగా వన్డే సిరీస్ ఆడింది. ఇప్పుడు ప్రపంచ కప్‌నకు ముందు సరిగ్గా అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ఈ ఆరు మ్యాచ్‌ల సిరీస్ టీమిండియాకు అత్యంత కీలకం కానుంది. అక్కడి వాతావరణం, బౌన్స్ పిచ్‌లపై యువ ఆటగాళ్లకు తగినంత అనుభవం వచ్చేలా ఈ టూర్‌ను ప్లాన్ చేస్తున్నారు.

భారత జట్టు వరల్డ్ కప్ షెడ్యూల్ విశేషాలుఐసీసీ ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 2027 వన్డే ప్రపంచ కప్ అక్టోబర్ 2 నుంచి నవంబర్ 21 వరకు సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీ బియా సంయుక్త ఆతిథ్యంలో జరగ నుంది. గ్రూప్-ఎలో ఉన్న టీమిం డియా అక్టోబర్ 7న కేప్ టౌన్‌లోని న్యూ లాండ్స్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌తో తన ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. ఈ తొలి పోరులోనే గత ఫైనల్ ప్రత్యర్థి ఆస్ట్రేలియాతో భారత్ తలపడనుంది. ఆ తర్వాత అక్టోబర్ 10న జోహాన్స్‌బర్గ్‌లోని చారిత్రాత్మక వాండరర్స్ వేదికగా దాయాది జట్టు పాకిస్థాన్‌తో తలపడనుంది. ఈ టోర్నీలో ప్రతి జట్టు ఫైనల్‌కు చేరే ముందు లీగ్ దశలో కనీసం మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది.యువ ఆటగాళ్లకు దక్కనున్న గొప్ప అవకాశం

ఈ సుదీర్ఘ వన్డే సిరీస్ ద్వారా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టుకు సౌతాఫ్రికా పరిస్థితులను లోతుగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుంది. కేవలం సీనియర్ ఆటగాళ్లే కాకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని యువ పేసర్లు, బ్యాటర్లకు తగిన విశ్రాంతి, మ్యాచ్ ప్రాక్టీస్ అందించాలని సెలక్టర్లు భావిస్తున్నారు.



రాబోయే 2027 ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో బీసీసీఐ అడుగులు వేస్తోంది. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు జట్టును సర్వసన్నద్ధం చేసేందుకు బీసీసీఐ ఒక ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ప్రపంచ కప్ మ్యాచ్‌లు జరిగే ప్రధాన వేదికలైన జోహాన్స్‌బర్గ్, కేప్‌టౌన్, సెంచూరియన్‌లలోనే ఈ వన్డే మ్యాచ్‌లు నిర్వహించే అవకాశం ఉంది. సౌతాఫ్రికాలోని పిచ్‌లు సాధారణంగా పేస్‌కు, అదనపు బౌన్స్‌కు ప్రసిద్ధి చెందాయి. గతంలో

బంగారం ధరల్లో ఊహించని మార్పు



బంగారం, వెండి ధరలు మళ్లీ యూటర్న్ తీసుకున్నాయి. వినియోగదారులకు ఊహించని విధంగా షాకిస్తున్నాయి. రోజురోజుకు తీపి కబురు చెబుతూ భారీగా దిగి వచ్చిన ధరలు.. ఒక్కసారిగా ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం, వెండి ధరలు ఎప్పుడు పెరుగుతాయో.. ఎప్పుడు తగ్గుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. నిన్న ఒక్క రోజే ధరలు భారీ స్థాయిలో పెరగడం కొనుగోలు దారుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. తులంపై సుమారు 3 వేల రూపాయలకుపైగా పెరిగింది. అదే విధంగా వెండిపై స్వల్పంగా పెరిగింది. తాజాగా సెప్టెంబర్ 23వ తేదీన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద కొనసాగుతున్నాయి.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,510 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,560 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,670 వద్ద ట్రేడవుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,20,110 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి ధరల విషయానికొస్తే.. రూ.2.50 లక్షల వద్ద కొనసాగుతోంది. అయితే బంగారం కంటే వెండి కొంత ఊరటనిస్తోంది. ధరలలో పెద్దగా ప్రభావం చూపడం లేదు.

బ్యాంక్ ఖాతాదారులకు బిగ్ రిలీఫ్.. అక్టోబర్ 15 నుంచి ఇబ్బందే ఉండదు.. ఏటీఎంల ద్వారా..



యూపీఐ చెల్లింపులపై కేంద్ర ప్రభుత్వం ఇటీవలే కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. రూ.2000కు మించిన యూపీఐ ట్రాన్సాక్షన్‌లపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) ఛార్జీలను అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. మీరు మీ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు లేదా ఇతర వ్యక్తులకు ఎంత మొత్తం పంపినా ఎలాంటి ఛార్జీలు ఉండవు. ఈ కొత్త నిబంధనలు కేవలం రిజిస్టర్డ్ వ్యాపారులకు (మర్చెంట్లకు) యూపీఐ ద్వారా చేసే చెల్లింపులకు మాత్రమే వర్తిస్తాయి. మీరు ఒక షాపులో వస్తువులు కొని యూపీఐ ద్వారా చెల్లింపు చేస్తే..ఆ వ్యాపారి ఖాతా నుండి బ్యాంకులు ఎండిఆర్. ఛార్జీలను వసూలు చేస్తాయి. ఈ ఛార్జీలను బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు వ్యాపారుల నుండి వసూలు చేస్తారు. యూపీఐ ద్వారా జరిగే రూ2000పైన ఉన్న చెల్లింపులకు ఈ ఛార్జీ 0.4 శాతంగా కేంద్రం నిర్ణయించింది. ఈ ఛార్జీలు వ్యాపారుల ఖాతాల నుండి నేరుగా తీసివేస్తారు. చిన్న వ్యాపారులు, తమ వ్యాపారాన్ని యూపీఐ ద్వారా రిజిస్టర్ చేసుకున్నవారిని ఇవి ప్రభావితం చేయనున్నారు. వారు తమ లావాదేవీలపై పడే ఛార్జీల గురించి అవగాహన కలిగి ఉండాలి.అయితే కొన్ని ప్రత్యేక రంగాలకు ఈ 0.4 శాతం ఛార్జ్ వర్తించదు. రైల్వే టిక్కెట్లు, టెలికాం బిల్లులు, బీమా ప్రీమియంలు, ఇంధన కొనుగోళ్లు వంటి సేవలకు యూపీఐ ద్వారా ఎంత మొత్తం చెల్లించినా కేవలం స్థిరంగా రూ.5 మాత్రమే ఛార్జీగా వసూలు చేస్తారు. ఉదాహరణకు మీరు రూ.75,000 విలువైన బీమా ప్రీమియంను యూపీఐ ద్వారా చెల్లిస్తే.. వ్యాపారికి కేవలం రూ.5 మాత్రమే ఛార్జ్ పడుతుంది. ఆన్‌లైన్ చెల్లింపుల విషయంలో మీరు ఏదైనా వ్యాపార సంస్థకు యూపీఐ ద్వారా చెల్లింపు చేసినా, ఆ ఛార్జ్ సంబంధిత వ్యాపార సంస్థకు వర్తిస్తుంది. వినియోగదారులు మాత్రం ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా యూపీఐ సేవలను యథావిధిగా ఉపయోగించుకోవచ్చు. ఈ కొత్త నిబంధనలను డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో పారదర్శకతను, స్థిరత్వాన్ని పెంచే లక్ష్యంతో కేంద్రం తీసుకొచ్చింది.అయితే యూపీఐ ఛార్జీలపై వ్యాపారులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో తిరిగి క్యాష్ పేమెంట్ల వైపు మొగ్గు చూపే అవకాశముంది. ఈ క్రమంలో ఆర్బీఐ అప్రమత్తమైంది. అక్టోబర్ 15 నుంచి ఏటీఎంలలో తగినంత నగదు లభ్యత ఉండేలా చూడాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్థిక మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులను ఆదేశించాయి. ఛార్జీల భారం నుంచి తప్పించుకునేందుకు వ్యాపారులు

మహిళలు ఎక్కువగా కొనే ఈ వస్తువు డీమార్ట్‌లో ఎందుకుండదు.. ఈ సీక్రెట్ తెలిస్తే..

నిత్యావసర సరుకులు, కిరాణా సామాగ్రి నుంచి బట్టల వరకు బడ్జెట్ ధరల్లో కొనుగోలు చేయాలంటే సామాన్యులకు గుర్తొచ్చే తొలి పేరు డీమార్ట్. గ్రాసరీస్, డిటర్జెంట్లు, కిచెన్ వేర్ నుంచి సాధారణ టీ-షర్టులు, నైటీల వరకు అన్నీ లభించే ఈ మెగా స్టోర్‌లో ఒక వస్తువు మాత్రం అస్సలు కనిపించదు. అది ఏంటంటే.. చీరలు .. మీరు సరిగ్గా గమనిస్తే దాదాపు ఏ బ్రాంచ్‌లోనూ చీరల కౌంటర్లు ఉండవు. దేశంలో అతిపెద్ద రిటైల్ నెట్‌వర్క్ కలిగిన డీమార్ట్, భారతీయ సంస్కృతిలో భాగమైన చీరల విక్రయానికి ఎందుకు ప్రాధాన్యత ఇవ్వదు? దీని వెనుక బలమైన రిటైల్ మేనేజ్‌మెంట్ వ్యూహం దాగుంది.వేగంగా అమ్ముడవ్వడం

డీమార్ట్ ప్రైమరీ ఫోకస్ ఎప్పుడూ ఫాస్ట్ మూవింగ్ వస్తువులపైనే ఉంటుంది. స్టాక్ ఎంత త్వరగా షెల్ఫ్ ఖాళీ చేసి క్యాష్‌గా మారితే డీమార్ట్‌కు అంత లాభం. చీరలు ఆ కేటగిరీ కిందకు రావు. ఒక చీర అమ్ముడవ్వడానికి



వారాలు, ఒక్కోసారి నెలల సమయం పట్టొచ్చు.

కస్టమర్ సెలెక్షన్ ప్రాసెస్

సాధారణ బట్టలు లేదా వస్తువులను కస్టమర్లు నేరుగా చూసి ట్రాలీలో వేసుకుంటారు. కానీ చీరల కొనుగోలు ప్రక్రియ వేరు. మడతలు తీసి చూడటం, శరీరంపై వేసుకుని చెక్ చేసుకోవడం, కలర్ మ్యాచ్ చేయడం వంటివి ఉంటాయి. దీనికి ప్రత్యేకంగా సేల్స్ సిబ్బంది ఉండాలి. ఇది డీమార్ట్ తక్కువ ఖర్చుల విధానానికి పూర్తి విరుద్ధం.

రకరకాల డిజైన్లు -- డెడ్ స్టాక్ భయం

చీరల్లో వందల రకాల క్లాత్‌లు, డిజైన్లు, ఫ్యాషన్ పోకడలు ఉంటాయి. ఈ సీజన్‌లో ట్రెండ్‌గా ఉన్న మోడల్ వచ్చే సీజన్‌కు పాతబడిపోతుంది. అమ్ముడవకుండా మిగిలిపోయే దుస్తుల వల్ల వచ్చే నష్టాన్ని డీమార్ట్ అస్సలు భరించదు.ఫ్లోర్ స్పేస్ వ్యాల్యూడీమార్ట్‌లో ప్రతి చదరపు అడుగు స్థలానికి ఒక నిర్దిష్టమైన రెవెన్యూ టార్గెట్ ఉంటుంది. చీరల స్టాక్‌ను విస్తారంగా ప్రదర్శించడానికి ఎక్కువ స్థలం కేటాయిస్తే, ఆ స్థలంలో వచ్చే రాబడి తగ్గిపోతుంది. అదే స్థలంలో నిత్యావసరాలు పెడితే నిమిషాల్లో అమ్ముడవుతాయి.రిటైల్ వ్యాపారంలో ఏది అమ్మాలి అనేదాని కంటే తమ బిజినెస్ మోడల్‌కు సరిపడనిదాన్ని ధైర్యంగా దూరం



టాలీవుడ్ క్రేజీ హీరోయిన్.. డ్యాన్స్ కూడా ఇరగదీస్తుంది

చూసి ఏకంగా మెగాస్టార్ చిరంజీవి సినిమాలో ఛాన్స్ వచ్చిందట. అయితే వివిధ కారణాలతో ఆ ఛాన్స్ ను మిస్ చేసుకుంది. ఇటీవల మెగాస్టార్ చిరంజీవే స్వయంగా ఈ విషయాన్ని బయట పెట్టారు. దీంతో ఈ అమ్మడి పేరు తెగ మార్మోగిపోయింది.ఈ బ్యూటీ డ్యాన్సింగ్ స్కిల్స్ చూసి ఏకంగా మెగాస్టార్ చిరంజీవి సినిమాలో ఛాన్స్ వచ్చిందట. అయితే వివిధ కారణాలతో ఆ ఛాన్స్ ను మిస్ చేసుకుంది. ఇటీవల మెగాస్టార్ చిరంజీవే స్వయంగా ఈ విషయాన్ని బయట పెట్టారు. దీంతో ఈ అమ్మడి పేరు తెగ మార్మోగిపోయింది. ఈ పాటికే అర్థమై ఉంటుంది.. మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో! యస్.. ఇందులో ఉన్నది మరెవరో కాదు హైదరాబాదీ బ్యూటీ ఫరియా అబ్దుల్లా. సందీప్ కిషన్ తో కలిసి ఆమె నటించిన సిగ్మా సినిమా ఇవాళ (అక్టోబర్ 02) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో చిట్టికి సంబంధించిన చిన్ననాటి ఫొటోలు, వీడియోలు ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి.ఈ పాటికే అర్థమై ఉంటుంది.. మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో! యస్.. ఇందులో ఉన్నది మరెవరో కాదు హైదరాబాదీ బ్యూటీ ఫరియా అబ్దుల్లా. సందీప్ కిషన్ తో కలిసి ఆమె నటించిన సిగ్మా సినిమా ఇవాళ (అక్టోబర్ 02) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో చిట్టికి సంబంధించిన చిన్ననాటి ఫొటోలు, వీడియోలు ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి. కాగా హైదరాబాద్‌లోని ఒక ముస్లిం కుటుంబంలో జన్మించింది ఫరియా. విద్యాభ్యాసమంతా ఇక్కడే పూర్తి చేసింది. హైదరాబాద్‌లోని లయోలా అకాడమీ డిగ్రీ పీజీలో గ్రాడ్యుయేషన్ వేడుకల్లో ఫరియాను చూసిన కల్కి డైరెక్టర్ జాతి రత్నాలు సినిమాలో ఆమెను కథానాయికగా ఎంపిక చేశాడు.కాగా హైదరాబాద్‌లోని ఒక ముస్లిం కుటుంబంలో జన్మించింది ఫరియా. విద్యాభ్యాసమంతా ఇక్కడే పూర్తి చేసింది. హైదరాబాద్‌లోని లయోలా అకాడమీ డిగ్రీ పీజీలో గ్రాడ్యుయేషన్ వేడుకల్లో ఫరియాను చూసిన కల్కి డైరెక్టర్ జాతి రత్నాలు సినిమాలో ఆమెను కథానాయికగా ఎంపిక చేశాడు. జాతి రత్నాలు హిట్ తర్వాత మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, బంగర్రాజు, లైక్ షేర్ సబ్ స్క్రైబ్, రావణాసుర, ఆ ఒక్కటి అడక్కు, కల్కి 2898 ఏడీ, మత్తు వదలరా 2, గుర్రం పాపి రెడ్డి, అనగనగా ఒక రాజు, గాయపడ్డ సింహం తదితర సినిమాల్లో నటించింది ఫరియా.జాతి రత్నాలు హిట్ తర్వాత మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, బంగర్రాజు, లైక్ షేర్ సబ్ స్క్రైబ్, రావణాసుర, ఆ ఒక్కటి అడక్కు, కల్కి 2898 ఏడీ, మత్తు వదలరా 2, గుర్రం పాపి రెడ్డి, అనగనగా ఒక రాజు, గాయపడ్డ సింహం తదితర సినిమాల్లో నటించింది ఫరియా. ఇప్పుడు సిగ్మా అనే మరో కొత్త సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చిందీ అందాల తార. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యాడు. మనీ హీస్ట్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో సందీప్ కిషన్ హీరోగా నటించాడు.

ఇప్పుడు సిగ్మా అనే మరో కొత్త సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చిందీ అందాల తార. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యాడు. మనీ హీస్ట్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో సందీప్ కిషన్ హీరోగా నటించాడు.

పై ఫొటోలో కనిపిస్తోన్న స్కూల్ అమ్మాయిని గుర్తు పట్టారా? చేతిలో ఉన్న బోర్డు చూస్తుంటే హైదరాబాదీ అమ్మాయే అనిపిస్తోంది కదా.. అవును ఈ బ్యూటీ పక్కా తెలుగమ్మాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా వెలుగొందుతోంది. కేవలం యాక్టింగ్ ఒక్కటే కాదు డ్యాన్స్ లోనూ ఇరగ దీస్తోందీ అందాల తార. ఈ బ్యూటీ డ్యాన్సింగ్ స్కిల్స్



బాబోయ్.. మిరపకాయ్ హీరోయిన్ ఎంత మారిపోయింది

మాస్ మహారాజా రవితేజ కెరీర్‌లో ప్రత్యేకంగా గుర్తుండిపోయే చిత్రాల్లో 'మిరపకాయ్' ఒకటి. హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా 2011లో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. రవితేజ తనదైన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకోగా.. ఈ సినిమాలో రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేథ్ హీరోయిన్లుగా నటించారు. 'మిరపకాయ్' తర్వాత దీక్షా సేథ్‌కు తెలుగులో మరిన్ని అవకాశాలు వచ్చాయిఅంతకుముందే 'వేదం' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. అయితే కెరీర్‌లో ఎక్కువ కాలం కొనసాగకుండా క్రమంగా సినిమాలకు దూరమైంది. తెలుగులో ఆమె చివరిగా 'రెబెల్' సినిమాలో కనిపించింది. అనంతరం హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమాలు చేసింది. అయితే 2017 తర్వాత దీక్షా సేథ్ సినిమాల్లో పెద్దగా కనిపించలేదు. కొత్త ప్రాజెక్టులకు సైన్ చేస్తున్నట్లు కూడా ఎలాంటి అధికారిక సమాచారం లేకపోవడంతో.. ఆమె పూర్తిగా నటనకు దూరంగా ఉన్నట్టుగా తెలుస్తోంది.అంతకుముందే 'వేదం' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించింది. అయితే

కొండగట్టు అంజన్నను దర్శించుకుని.. హనుమాన్ దీక్షను స్వీకరించిన హీరో వరుణ్ తేజ్



టాలీవుడ్ హీరో, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హనుమాన్ దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదివారం (సెప్టెంబర్ 27) కొండగట్టు అంజన్న దేవాలయానికి వెళ్లిన అతను అక్కడ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు వరుణ్ కు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే దర్శనానంతరం అతనికి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందజేశారు. కాగా వరుణ్ తేజ్ తో పాటు కొరియన్ కనకరాజు సినిమా దర్శకుడు మేర్లపాక గాంధీ, ప్రముఖ హాస్య నటుడు సత్య కూడా అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ దీక్షను స్వీకరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. కాగా ఈ ముగ్గురి కాంబినేషన్ లో ఇటీవలే కొరియన్ కనకరాజు అనే సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్టు 7న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. ముఖ్యంగా వరుస పరాజయాలతో సతమతమవుతోన్న వరుణ్ కు ఒక బిగ్ రిలీఫ్ ఇచ్చింది. అలాగే డైరెక్టర్ మేర్లపాక గాంధీకి కూడా ఈ మూవీ ఒక మంచి సాలిడ్ హిట్ అందించింది. ఇక ఎప్పటిలాగే కమెడియన్ సత్య తనదైన నటనతో అదరగొట్టాడు. ఈ నేపథ్యంలో ముగ్గురూ కలిసి ఒకేసారి కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. అలాగే హనుమాన్ దీక్షను స్వీకరించారు.కాగా థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన కొరియన్ కనకరాజు సినిమా ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో సెప్టెంబర్ 4 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఇక కొరియన్ కనకరాజు తర్వాత బరి అనే సినిమా చేయనున్నాడు వరుణ్ తేజ్. కమిటీ కుర్రాళ్లు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న డైరెక్టర్ యదు వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. వాలీబాల్ నేపథ్యంలో స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా ఈ మూవీ తెరకెక్కనుంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక స్వయంగా



ఆరుగురు పతివ్రతలు' మళ్లీ వస్తున్నారు

ఈవీవీ సత్యనారాయణ బోల్డ్ అండ్ రియలిస్టిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కించిన సినిమా 'ఆరుగురు పతివ్రతలు'. 2004లో రిలీజైన ఈ మూవీ అప్పట్లో ఓ టాలీవుడ్ లో సెన్సేషన్ గా నిలిచింది.. అప్పటివరకు ఎక్కువగా ఫ్యామిలీ, కామెడీ సినిమాలతో తెరకెక్కించిన డైరెక్టర్ ఈవీవీ సత్య నారాయణ ఈ బోల్డ్ మూవీని తెరకెక్కించడం గమనార్హం. ఈ సినిమాకు కేవలం డైరెక్టర్ గానే కాదు నిర్మాతగానూ వ్యవహరించారు ఈవీవీ. కల్ట్ ఫాలోయింగ్‌తో పాటు సెపరేట్ ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్న ఈ సినిమా థియేటర్లలో మళ్లీ రిలీజ్ కానుంది. ఈ మేరకు అధికారిక ప్రకటన వచ్చేసింది. 'ఆరుగురు పతివ్రతలు' మూవీని 4k వెర్షన్‌లో అక్టోబర్ 29 (గురువారం) మళ్లీ రీ రిలీజ్ చేయనున్నారు. ఈ మేరకు స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ బోల్డ్ సినిమాలో సినిమాలో దాదాపు 40 మంది కొత్త వారు నటించడం విశేషం. అమృత, లహరి, చలపతి రావు, ఎల్‌బీ శ్రీరామ్, శ్రీకృష్ణ కౌశిక్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. భార్యాభర్తల మధ్య అనుబంధం, వివాహేతర సంబంధాలు, లైంగిక సమస్యలు, బలవంతపు పెళ్లిళ్లు, సైకోలాంటి భర్తల సైకాలజీ, లవ్, ఎమోషన్స్ వంటి అంశాలను ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టు చూపించారు డైరెక్టర్ ఈవీవీ. మరి అప్పట్లో ఓ మోస్తరుగా ఆడిన ఈ ఆరుగురు పతివ్రతలు సినిమా రీ రిలీజ్ లో ఏ మేర ఆకట్టుకుంటుందో చూడాలి.ఆరుగురు పతివ్రతలు సినిమా విషయానికి వస్తే.. పదో తరగతిలో కలిసి చదువుకున్న



'సిగ్మా' సినిమా రివ్యూ..

కథచనిపోయిన తన తల్లి కోరిక మేరకు గురు (సందీప్ కిషన్) తమ పాత ఇంట్లోనే ఉంటూ ఆమె మొదలుపెట్టిన ఒక ఉచిత గ్రంథాలయాన్ని నడుపుతుంటాడు. కానీ తండ్రి చేసిన అప్పుల వల్ల అతనికి కష్టాలు మొదలవుతాయి. ఆ ఇంటిని లాక్కోవడానికి వడ్డీ వ్యాపారులు గురు మీద బాగా ఒత్తిడి తెస్తుంటారు. ఆ అప్పులు తీర్చడానికి అతను రకరకాల దారులు వెతుకుతూ, చరిత్ర నేపథ్యంతో ఒక పాడ్‌కాస్ట్ స్టార్ట్ చేస్తాడు. అందుకోసం ఆర్జే సామ్ (ఫరియా అబ్దుల్లా) వాయిస్ బాగుంటుందని ఆమెను కలుస్తాడు. మరోవైపు డ్రగ్స్, క్యాసినో దందాలు చేసే కొట్లపాటి వీరయ్య రెడ్డి (సంపత్ రాజ్) అనే గ్యాంగ్‌స్టర్ భారీగా బ్లాక్ మనీ కూడబెడతాడు. తన కష్టాలు తీర్చుకోవడానికి గురు ఆ క్యాసినోకు వెళ్లి మోసపోతాడు. ఆ తర్వాత అనుకోకుండా ఒక పెద్ద దొంగతనం ప్లాన్‌లో ఇరుక్కుంటాడు. అసలు ఆ భారీ కుట్ర ఏంటి, కోట్లాది రూపాయలున్న లాకర్‌కు సంబంధించిన తాళం చెవి కోసం జరిగే పోరాటంలో గురు ఎలా బయటపడ్డాడు, తన అప్పులు తీర్చుకున్నాడా లేదా అనేది మిగిలిన స్టోరీ.కథనం:తమి సూపర్ స్టార్, ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్ కొడుకు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న సినిమా కావడంతో దీనిపై మంచి అంచనాలే ఉన్నాయి. ఒక సామాన్యుడు భారీ దొంగతనం వ్యవహారంలో ఇరుక్కోవడం అనే పాయింట్ బాగానే ఉంది. హాలీవుడ్ తరహాలో క్యారెక్టర్లను కామిక్ బుక్ స్టైల్‌లో ఇంట్రడ్యూస్ చేసిన విధానం దర్శకుడి టేకింగ్‌ను చూపిస్తుంది. అయితే ఫస్ట్ హాఫ్‌లో హీరో అప్పుల బాధలు, లైబ్రరీ కష్టాలు చూపిస్తూ కథను కాస్త నెమ్మదిగా నడిపించారు. ఇంటర్వెల్ ఫైట్, సెకండాఫ్ వేగం పెరిగినప్పటికీ యాక్షన్ సీన్స్ అనుకున్న స్థాయిలో పేలలేదు. ముఖ్యంగా ఇలాంటి హీస్ట్ థ్రిల్లర్స్‌కు లాజిక్స్ చాలా అవసరం. 2026లో బయోమెట్రిక్, హైటెక్ సెక్యూరిటీ వదిలేసి కోట్లాది రూపాయల నిధిని కాపాడటానికి ఒక మామూలు తాళం చెవి వాడటం ఏమాత్రం కన్విన్సింగ్‌గా లేదు. బత్తా లాంటి సినిమాల్లో చిన్న లాక్స్‌తోనే ఎంతగా సస్పెన్స్ క్రియేట్ చేయొచ్చో చూపించారు. ఇక్కడ మాత్రం లాజిక్ మిస్సయింది. అలాగే ఫైట్లలో తుపాకులు ఉన్నా కూడా కత్తులతో దాడులు చేసుకోవడం లాంటివి నమ్మశక్యంగా అనిపించవు. హాలీవుడ్ స్టైల్లో ఒక ఫిమేల్ క్యారెక్టర్‌ను మోసం, నమ్మకద్రోహం చేసేలా డిజైన్ చేసినా దాన్ని కూడా తెరపై సరిగ్గా ఎగ్జిక్యూట్ చేయలేకపోయారు. దర్శకుడు ఆలోచనలు బాగున్నా, రాసుకున్న స్క్రీన్ ప్లేలో నిలకడ లోపించడం సినిమాకు ప్రధాన మైనస్. లాజిక్స్ పక్కనపెడితే ఒక యాక్షన్ థ్రిల్లర్‌గా కొన్ని చోట్ల బాగానే వర్కవుట్ అయింది. ఏదో విజయ్ వీరాభిమానులకు సంజయ్ ఎలా డైరెక్ట్ చేసాడో తెలుసుకుందాం అనుకుంటే ఓసారి ట్రయల్ వేయొచ్చు.నటీనటులు:గురు పాత్రలో సందీప్ కిషన్ బాగున్నాడు.. తన యాటిట్యూడ్, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాకు బాగా ప్లస్ అయ్యాయి. ఆర్జే సామ్‌గా నటించిన ఫరియా అబ్దుల్లా కు కోలీవుడ్‌లో ఇది మంచి ఎంట్రీ అని చెప్పొచ్చు. తన లుక్స్, నటనతో ఆకట్టుకుంది. రాజు సుందరం తెరపై కనిపించిన కాసేపు

ఓటీటీలో ట్రెండ్ అవుతోన్న రేణూ దేశాయ్



సాధారణంగా కాశీ వెళ్లొచ్చిన వాళ్లు.. "కాశీలో అది వదిలిపెట్టాం, ఇది వదిలిపెట్టాం" అని చెబుతుంటారు. కానీ దర్శకుడు యమునా కిశోర్ గారు కాశీని చూసిన కోణం చాలా లోతైనది. "కాశీ మన నుంచి ఏమీ తీసుకోదు.. మన గుండెల్లో ఉన్న బాధను మాత్రమే తీసుకుంటుంది, తిరిగి మనకు స్వచ్ఛమైన సంతోషాన్ని ఇస్తుంది" అనే ఒక అద్భుతమైన తాత్విక థీమ్‌తో ఆయన కాశీ మజిలీ సినిమాను మలిచారు. మనిషి అంతరంగాన్ని ఆవిష్కరించే ఈ గొప్ప ఆలోచనే నేడు విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. తన 'డ్రీమ్ మర్చంట్స్' సంస్థ ద్వారా ఇప్పటివరకు 600కు పైగా అడ్వర్టైజ్‌మెంట్‌లను (యాడ్ ఫిల్మ్స్) రూపొందించిన అపారమైన అనుభవం దర్శకుడు డి. యమునా కిశోర్ గారి సొంతం. నిరంతరం గ్లామర్, హంగులతో కలర్‌ఫుల్‌గా ఉండే ఆ యాడ్ ప్రపంచం నుంచి కాసేపు బయటికి వచ్చి.. పూర్తిగా ఆధ్యాత్మిక వాసనలు గుబాళించేలా, మనసుకు హత్తుకునేలా ఈ సినిమా తీయడం ఆయనలోని అసలైన సృజనాత్మకతకు, వైవిధ్యానికి నిదర్శనం.రేణు దేశాయ్, శంకర్ ఇందుచూడన్ ప్రధాన పాత్రల్లో సహజమైన నటనతో ఆకట్టుకున్న ఈ సినిమా కోసం, దివంగత మహాకవి శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు రాసిన ఒక అపురూపమైన పాటను ఉపయోగించారు. కథలోని ఆత్మను ప్రేక్షకుడి గుండెల్లోకి చేర్చడానికి సిరివెన్నెల గారి సాహిత్యాన్ని ఎంచుకోవడం,

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.